జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం 14 అక్టోబర్ 2026 | పేజీలు : 8

## ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఘనంగా ముద్ద పప్పు బతుకమ్మ సంబరాలు వేడుకలు



## బతుకమ్మ సంబరాలను ఘనంగా
# నిర్వహించాలి



- రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్
- బతుకమ్మ వేడుకల ఫొటోలు, వీడియో లతో విస్తృత ప్రచారం కల్పించాలి
- సూపర్ ఎల్‌నినో ప్రభావాలపై బతుకమ్మ పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలి
- పర్యాటక అభివృద్ధి పనులను స్థానిక ఇంజినీరింగ్ శాఖలతో త్వరితగతిన పూర్తి చేయాలి
- రెండు వారాల్లోగా పర్యాటక ప్రాజెక్టుల డీపీఆర్ తయారీ బాధ్యతలు అప్పగించాలి
- హరిత హోటళ్ల పూర్తికి పీపీపీ విధానంలో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించాలి
- ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో భద్రతా సిబ్బందిని నియమించాలి



## మైనర్ మిస్సింగ్ కేసులను అత్యంత ప్రాధాన్యతతో విచారించాలి

- సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా సురక్షిత సమాజ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలి
- జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలిసింగ్ నిరంతరం వాహనాల తనిఖీలతో నేరాలు కట్టడి
- నేర సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్



## రీసర్వే పనులను పకడ్బందీగా
# పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- భూముల హద్దులు,విస్తీర్ణం,సర్వే వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలి
- రీసర్వేలో తప్పులకు తావులేకుండా పారదర్శకంగా భూ వివరాల నమోదు

# రీసర్వే పనులను పకడ్బందీగా పూర్తి చేయాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జిల్లాలో భూముల రీసర్వే పనులను పకడ్బందీగా,నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం పెనుబల్లి మండలం తుమ్మలపల్లి రెవెన్యూ గ్రామం,కల్లూరు మండలం రఘునాథగూడెం రెవెన్యూ గ్రామం, తల్లాడ మండలం లక్ష్మీపురం రెవెన్యూ గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే పనులను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా గ్రామాల్లో సర్వే పనుల పురోగతిని సమీక్షించి, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రీసర్వేలో భాగంగా భూముల హద్దులు,విస్తీర్ణం, సర్వే నంబర్లు తదితర వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. భూ రికార్డుల్లోని వివరాలను క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోల్చి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని ఆదేశించారు.రీసర్వే ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, రైతులు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు.భూములకు సంబంధించిన వివరాలపై అభ్యంతరాలు లేదా సందేహాలు వ్యక్తమైతే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి,నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.సర్వే బృందాలు సమన్వయంతో పనిచేస్తూ,నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.సంబంధిత అధికారులు రీసర్వే పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ,రోజువారీ పురోగతిని సమీక్షించాలని,పనుల్లో జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట తల్లాడ, పెనుబల్లి, కల్లూరు తహశీల్దార్లు కె. కరుణాకర్ రెడ్డి, జి. వీరభద్ర నాయక్, కె. బ్రహ్మేశ్వర రావు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## 45 వ రాష్ట్ర స్థాయి జూనియర్ ఖో -ఖో పోటీలకు భీమవరం విద్యార్థులు ఎంపిక



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వేమిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భీమవరం విద్యార్థినిలు శీల తేజశ్రీ గండు రాధిక తల్లపురెడ్డి సంజన శీల శ్రావణి వేమిరెడ్డి మౌనిక ఈనెల 11 కల్లూరు మినీ స్టేడియంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖో ఖో జట్టుకు అత్యంత ప్రతిభ కనబరిచి ఎంపిక అయినారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ ఉపేందర్ పి డి నరాల సాంబశివారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా పిడి నరాల సాంబశివరెడ్డి మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు హైదరాబాదులో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలియజేశారు రాష్ట్రస్థాయి ఖో ఖో జట్టుకు ఎన్నికైన విద్యార్థులను భీమవరం గ్రామ సర్పంచ్ వంగల నాగేశ్వరరావు ఏపిపిసి చైర్మన్ తులిసమ్మ గ్రామ పెద్దలు పాఠశాల సిబ్బంది గ్రామస్తులు అభినందించారు రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించి గ్రామానికి మండలానికి పేరు ప్రతిష్టలను తీసుకురావాలని ఆకాంక్షించారు.

## చిన్న హోటల్ నడిపే తల్లిదండ్రుల కుమారుడు డీఎస్పీగా..

## బూడిదంపాడు వాసి సంజయ్

**రఘునాథపాలెం ప్రజా జ్యోతి**



రఘునాథపాలెం: తండ్రి కష్టం, తల్లి ఆశీర్వాదానికి తోడు కుమారుడి పట్టుదల ఆ కుటుంబంలో ఆనం దాన్ని నింపింది. రఘునాథపాలెం మండలం బూడిదంపాడుకు చెందిన తుమ్మలపల్లి నర్సిం హారావు - ఉమ దంపతులు చిన్న హోటల్ నడు పుతూ కుటుంబాన్ని పోషించేవారు. వీరి కుమా రుడు సంజయ్ డీఎస్పీగా శిక్షణ పూర్తిచేసుకుని హైదరాబాద్లో సోమవారం జరిగిన పాసింగ్ ఔట్ పరేడ్లో పాల్గొన్నాడు. ఈ కార్యక్రమానికి హాజరైన నర్సింహారావు దంపతులు తమ కుమారుడితో ఆనందాన్ని పంచుకున్నారు. కుటుంబ పోషణ కోసం తండ్రి పడిన శ్రమ, తన భవిష్యత్తు తల్లి పెట్టుకున్న ఆశలను నిజం చేసిన సంజయ్ను బం ధువులతో పాటు బూడిదంపాడు గ్రామస్తులు అభి నందించారు. కొలువు సాధించిన సంజయ్ను ఆదర్శంగా తీసుకోవాలి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, వారి ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదివి కొలువు సాధించిన సంజయ్ గర్వపడే విషయం అని అభినందనలు తెలపగా పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.

## బస్తీ దవాఖానాల్లో పోస్టుల ప్రొవిజనల్ మెరిట్ జాబితా విడుదల

**-- అభ్యంతరాల ఆహ్వానం, డాక్టర్ డి రామారావు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి.**



జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం, ఖమ్మం నోటిఫికేషన్ నెంబర్ 02/2026 ద్వారా నేషనల్ హెల్త్ మిషన్ కింద కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయనున్న బస్తీ దవాఖానా వైద్యాధికారి (3 పోస్టులు) మరియు స్టాఫ్ నర్స్ (3 పోస్టులు) ఉద్యోగాలకు సంబంధించిన ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్‌ను విడుదల చేయడం జరిగింది. ఈ మెరిట్ జాబితాను ఖమ్మం జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://khammam.telangana.gov.in/ లో 14.10.2026 నుండి 15.10.2026 సాయంత్రం 5:00 గంటల వరకు అందుబాటులో ఉంచడం జరుగుతుంది.

పై పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ప్రొవిజనల్ మెరిట్ జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే, సంబంధిత ఆధారాలతో కూడిన లిఖితపూర్వక దరఖాస్తును ఖమ్మంలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయంలో 14.10.2026 నుండి 15.10.2026 సాయంత్రం 5:00 గంటల లోపు వచ్చి సమర్పించవలసిందిగా కోరడమైనది. నిర్ణీత గడువు ముగిసిన తర్వాత వచ్చే అభ్యంతరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోబడవు.

## మధిర పిఆర్టియు శాఖ కృషితో ఉపాధ్యాయులకు సంపాదిత సెలవు మంజూరు



మధిర ప్రజా జ్యోతి ఈ నెల 7న గ్రా పిఆర్టియు మధిర మండలశాఖ చేసిన కృషితో 2025 వేసవి సెలవుల్లో ఉపాధ్యాయ శిక్షణా తరగతులకు హాజరైన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న 109 మంది ఉపాధ్యాయులకు సంపాదిత సెలవును మంజూరు చేసినట్లు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధిర మండల విద్యాశాఖ అధికారి శ్రీహరికి జిల్లా శాఖ పక్షాన మధిర మండల శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేసారు. 2026 వేసవి సెలవుల్లో సెన్సెస్ డ్యూటీలో పాల్గొన్న మధిర మండల స్థాయిలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరికీ త్వరలోనే సంపాదిత సెలవులు మంజూరు కాబోతున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము శ్రీనివాసరావు, రవికుమార్ జమీర్, మల్లెల శ్రీనివాస్, తమ్మారపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్



ఎర్రుపాలెం /డిల్లీ ప్రజా జ్యోతి ఢిల్లీలోని తెలంగాణ భవన్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయికుమార్తో పాటు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రిని కలవడం యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, రానున్న రోజుల్లో ఖమ్మం జిల్లాలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజా ఉద్యమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయికుమార్ తెలిపారు.

## Vడిల్లీలో ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి మంగళవారం డిల్లీలోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లు మంత్రివర్గ సభ్యులు,శాసనసభ సభ్యులు,శాసనమండలి సభ్యులు మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులతో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియోజకవర్గాల వారీగా కో ఆర్డినేటర్ లను నియమించటం జరిగిందని మధిర నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,ఖమ్మం నియోజవర్గానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పాలేరు నియోజకవర్గానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా నియోజకవర్గానికి శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్,సత్తుపల్లి నియోజకవర్గానికి శాసనసభ సభ్యులు మట్టా రాగమయిదయానంద్, ఇల్లందు నియోజకవర్గానికి శాసనసభ సభ్యులు కోరం కనకయ్య లను నియమించారని, ఈ ఉత్తర్వులు తక్షణమే అమలు లోకి వస్తాయని టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ అన్నారని, అదే విధంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కీలక బాధ్యతగా తీసుకొని అహర్నిశలు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం వైపు పయనించాలని అన్నారని అన్నారు.అదే విధంగా జిల్లా లోని ప్రతి మండలంనును యూనిట్ గా తీసుకొని పట్టభద్రుల ఎమ్మెల్సీ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని,పట్టభద్రులు అందరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ జాబితాలో చేర్చేలా కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. అదే విధంగా మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేయటం జరిగిందని అన్నారు.అదే విధంగా శ్రేణులు అందరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యాచరణలో పాలు పంచుకోవాలని పత్రికాముఖంగా కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

# యస్.బి.ఐ.టి. కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి తెలంగాణా సాంప్రదాయానికి చిహ్నం బతుకమ్మ పండుగ అని యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.మంగళవారం కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ఊరు వాడలలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తామని,చిన్న పెద్ద తేడా లేకుండా రాష్ట్ర పండుగలా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ విభాగాలకు సాంప్రదాయ వస్త్రాదారణ పోటీలు,బతుకమ్మలను పేర్చే పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తెలంగాణా పూల పండుగగా పిలువబడే బతుకమ్మ పండుగను విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. తొమ్మిది రోజులపాటు వివిధ పేర్లతో నిర్వహించే ఈ వేడుకలకు వివిధ ప్రాంతాలలో వివిధ కథలతో ముడిపడి ఉందని,చరిత్ర ఏదైనా వేడుకలను నిర్వహించడంలో శాస్త్రీయ కోణం కూడా లేకపోలేదని కళాశాల వైస్ ఛైర్మన్ కె.శ్రీచైతన్య తెలిపారు.భావితరాలు తమ తెలంగాణా సాంప్రదాయ మూలాలు మరిచిపోకుండా ఇటువంటి వేడుకలు దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపల్ డా జి.రాజ్‌కుమార్ తెలిపారు.టెక్నాలజీ వెంట పరిగెత్తే ఈ రోజులలో ఇటువంటి పండుగలు సాంప్రదాయాన్ని, విలువలను గుర్తు చేస్తాయని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలలో విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలతో హో రెత్తించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్,అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో బతుకమ్మ వేడుకల నిర్వహణతో పాటు పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల అమలు, నిధుల సమీకరణ, ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఇట్టి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్ మాట్లాడుతూలి బతుకమ్మ వేడుకలు గ్రామాలు, పట్టణాల్లో ప్రజల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. వేడుకలు జరిగే ప్రదేశాల్లో పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్ దీపాలు, పార్కింగ్, భద్రత వంటి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.బతుకమ్మ వేడుకలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను విస్తృతంగా సేకరించి, ప్రచారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. బతుకమ్మ పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.బతుకమ్మ పాటల ద్వారా సూపర్ ఎల్‌నినో పై అవగాహన కల్పించాలి.ప్రస్తుత సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం, నీటి లభ్యత, వ్యవసాయం, పర్యావరణంపై ప్రభావాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎ. వాణీ ప్రసాద్ సూచించారు. బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ,నీటిని పొదుపుగా వినియోగించడం వంటి అంశాలు పాటల్లో ప్రతిబింబించేలా చూడాలన్నారు.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణమైన సందేశాలతో పాటలు రూపొందించేలా ప్రజలను,మహిళా సంఘాలను,యువతను ప్రోత్సహించాలని తెలిపారు. బతుకమ్మ వేడుకలను సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించే వేదికగా కూడా వినియోగించుకోవాలని సూచించారు.పర్యాటక అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 56 పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను జిల్లాలకు బదిలీ చేసినట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఇందులో నాగర్‌కర్నూల్ జిల్లాకు 20,ఖమ్మం జిల్లాకు 12 ప్రాజెక్టులను అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులను సంబంధిత స్థానిక ఇంజినీరింగ్ శాఖల సమన్వయంతో చేపట్టి, నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఖమ్మం జిల్లాకు బదిలీ చేసిన పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల వివరాలను పరిశీలించి, వాటి పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.స్థానిక ఇంజినీరింగ్ శాఖలకు పనుల బాధ్యతలు అప్పగించి,పనుల అమలు, నాణ్యత, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే సంబంధిత బిల్లులను పర్యాటక కార్పొరేషన్‌కు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రెండు వారాల్లోగా డీపీఆర్ తయారీ బాధ్యతలు అప్పగించాలి.పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్) సిద్ధం చేసేందుకు తగిన కార్యాచరణ రూపొందించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు.అవసరమైన చోట కన్సల్టెన్సీ సహకారం కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి జిల్లాలో సంబంధిత ప్రాజెక్టుల డీపీఆర్ తయారీ బాధ్యతలను రెండు వారాల్లోగా ఇంజినీరింగ్ శాఖలకు లేదా తగిన సంస్థలకు అప్పగించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరిధి, భూమి లభ్యత, నిర్మాణ పనులు, అవసరమైన మౌళిక సదుపాయాలు, అంచనా వ్యయం, నిధుల సమీకరణ, అమలు గడువు వంటి అంశాలను డీపీఆర్‌లో స్పష్టంగా పొందుపరచాలని సూచించారు.హరిత హోటళ్ల పూర్తికి పీపీపీ విధానంలో చర్యలు,కొన్ని జిల్లాల్లో హరిత హోటళ్ల నిర్మాణ పనులు పాక్షికంగా పూర్తయిన నేపథ్యంలో,మిగిలిన పనులను పూర్తి చేసి వాటిని నిర్వహణలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ఎ. వాణీ ప్రసాద్ తెలిపారు.ప్రైవేట్ పెట్టుబడిదారుల సహకారంతో నిర్మాణ పనులను పూర్తి చేసి, నిర్దిష్ట కాలం పాటు నిర్వహణ బాధ్యతలను వారికి అప్పగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.నిధుల వనరులను పరిశీలించి పర్యాటక ప్రణాళిక రూపొందించాలి.ప్రతి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి, సమగ్ర ప్రణాళికతో పాటు ఆకర్షణీయమైన ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు,ప్రకృతి అందాలు, వారసత్వ ప్రదేశాలను గుర్తించి, వాటి అభివృద్ధికి అవసరమైన భూమి, మౌళిక సదుపాయాలు, అంచనా వ్యయం, అమలు విధానం, పర్యాటకుల సౌకర్యాలను ప్రణాళికలో పొందుపరచాలన్నారు.పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, స్వచ్ఛంద సంస్థల సహకారం, ప్రైవేట్ పెట్టుబడులు వంటి అన్ని అవకాశాలను పరిశీలించాలని తెలిపారు.పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, త్రాగునీరు,విద్యుత్,పారిశుధ్యంమరుగు దొడ్లు, పార్కింగ్, వసతి,సమాచార బోర్డులు, భద్రత వంటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్థానిక కళలు, హస్తకళలు, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు, స్థానిక ఆహార సంస్కృతిని పర్యాటకంతో అనుసంధానం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించాలన్నారు.ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని నియమించాలి.రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎ. వాణీ ప్రసాద్ సూచించారు. ఈ మేరకు జిల్లాలకు పంపిన పర్యాటక ప్రాంతాల జాబితాను పరిశీలించి, అవసరమైన ప్రాంతాల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో భద్రతా సిబ్బందిని నియమించే చర్యలు జిల్లా స్థాయిలో చేపట్టాలని ఆదేశించారు.పర్యాటక ప్రాంతాలకు వచ్చే సందర్శకులకు సురక్షిత వాతావరణం కల్పించడంతో పాటు, సంబంధిత శాఖల సమన్వయంతో పర్యాటక సౌకర్యాలను మెరుగుపరచాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ మిస్సింగ్ కేసులను అత్యంత ప్రాధాన్యతతో విచారించాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మైనర్ బాలబాలికలు కనిపించకుండా పోయిన కేసులను పోలీసులు అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని, ప్రతి కేసులో తక్షణమే స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు.మంగళవారం పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్లో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..మైనర్ మిస్సింగ్ ఫిర్యాదు అందిన వెంటనే కేసు తీవ్రతను గుర్తించి, ఆలస్యం చేయకుండా చట్టప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాలని సూచించారు. మిస్సింగ్ అయిన బాలబాలికల ఆచూకీ గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి,సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాలు, మొబైల్ ఫోన్ సమాచారం, ఇతర అందుబాటులో ఉన్న ఆధారాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.బాలబాలికలు ప్రమాదంలో ఉన్నారనే అనుమానం ఉన్నప్పుడు తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని, మానవ అక్రమ రవాణా, కిడ్నాప్ వంటి కోణాల్లోనూ కేసు పరిస్థితులకు అనుగుణంగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుంటూ మైనర్ల ఆచూకీని త్వరితగతిన గుర్తించేందుకు కృషి చేయాలన్నారు.ప్రతి మైనర్ మిస్సింగ్ కేసు పురోగతిని ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, దర్యాప్తులో నిర్లక్ష్యం వహించే అధికారులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరిస్తూ సురక్షిత సమాజ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కాలనీలు,అపార్ట్‌మెంట్లు, ప్రధాన రహదారులు, వ్యాపార సముదాయాలు, దుకాణాలు, రద్దీ ప్రాంతాల్లో ప్రజలు, వ్యాపారుల భాగస్వామ్యం తో సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రజా భద్రతను మరింత బలోపేతం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రహదారులు, ప్రవేశ ద్వారాలు, బయటకు వెళ్లే మార్గాలు స్పష్టంగా కనిపించేలా కెమెరాలను అమర్చుకోవాలని తెలిపారు.ప్రజలు తమ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ఏర్పాటు చేసిన కెమెరాలు నిరంతరం పనిచేసేలా నిర్వహణ చేపట్టాలని సూచించారు.ప్రజల భద్రత, నేరాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు నిరంతరం కొనసాగాలని, ప్రధాన రహదారులు, కూడళ్లు, ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రత్యేక వాహనాల తనిఖీలు చేపడుతూ ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాల పత్రాలను పరిశీలించాలని,అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచుతూ అక్రమ రవాణా, నిషేధిత మాదకద్రవ్యాల సరఫరా, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ తదితర అవసరమైన



పత్రాలను తమ వెంట ఉంచుకోవాలని సూచించారు.ప్రజల భద్రత,నేరాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు నిరంతరం కొనసాగాలని, ప్రధాన రహదారులు, కూడళ్లు,ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రత్యేక వాహనాల తనిఖీలు చేపడుతూ ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాల పత్రాలను పరిశీలించాలని,అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచుతూ అక్రమ రవాణా,నిషేధిత మాదకద్రవ్యాల సరఫరా, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ తదితర అవసరమైన పత్రాలను తమ వెంట ఉంచుకోవాలని సూచించారు.మహిళల భద్రత,స్వీయరక్షణపై ఉమేన్ సేఫ్టీ విభాగం, షీటీమ్ బృందాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ.. మహిళలు, బాలి కలు ఎలాంటి భయం లేకుండా విద్య, ఉద్యోగ, ఇతర రంగాల్లో ముందుకు సాగేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి,సారంగపాణి, శ్రీనివాసులు, మహేష్,సర్వర్,సత్యనారాయణ,నర్సింహారావు,సాంబరాజు,సుశీల్ సింగ్, ఏవో కళావతి పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యం పై త్వరలో పాత్రికేయుల పోరుబాట

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** : జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో మాట తప్పిన పాలకుల వైఖరి పై త్వరలో రాష్ట్రవ్యాప్త కార్యాచరణ చేపడతామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్ లోని ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టులు, టీజేయు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ఏటీ రాజారావు, కే. రాజశేఖర్ యాదవ్ లతో పాటు పలువురు స్థానిక జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. ఈ సందర్భంగా వీరికి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ళస్థలాల విషయంలో ముఖ్యమంత్రి మాట తప్పారని, అక్రెడిటేషన్ కార్డుల పంపిణి వ్యవస్థ అస్తవ్యస్థంగా తయారైందని, జర్నలిస్టుల ఆరోగ్య సమస్య, సామాజిక భద్రతలను గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల జర్నలిస్టులు అనేక ఇబ్బందు పడుతున్నారని, ఇంటి జాగల కోసం ఎదురు చూసి ఎంతోమంది జర్నలిస్టులు చనిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రోత్సాహం లేక అనేక చిన్న, మధ్యతరహా పత్రికలు, కేబుల్ ఛానళ్ళు మూతపడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పై త్వరలో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త కార్యాచరణ ఉంటుందని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. జర్నలిస్టుల హక్కుల రక్షణ, సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న టీడబ్ల్యూజేఎఫ్ కు జర్నలిస్టులంతా అండగా ఉండాలని, జిల్లాల్లో సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. సంగారెడ్డి జిల్లాలో త్వరలో నూతన నాయకత్వంలో మహాసభ జరుగుతుందని తెలిపారు.

# సర్పంచ్‌ను పరామర్శించిన మండల సర్పంచులు.



**కారేపల్లి,అక్టోబర్ 13, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పాటి మీద గుంపు సర్పంచ్ గుగులోతు సుజాత సంతోష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుంది. ఈ విషయం తెలుసుకున్న గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్, సింగరేణి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం గుగులోత్ సుజాత సంతోష్ ని మండల పరిధిలోని పలువురు సర్పంచులు ఆమెని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో సింగరేణి మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు మోతి వీరస్వామి, పేరుపల్లి సర్పంచ్ బానోత్ పద్మ వీరభద్రు, గేట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య, తదితరులు పాల్గొని సర్పంచ్ దంపతుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారి కుటుంబానికి ధైర్యం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ వీడియో కాల్ ద్వారా పాటిమీద గుంపు సర్పంచ్ గూగులోత్ సుజాత సంతోష్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరలోనే వచ్చి కలుస్తానని ధైర్యం చెప్పడం జరిగింది. మండల పరిధిలోని ప్రతి సర్పంచ్ పాటిమీద గుంపు సర్పంచ్ కి వెన్నుదన్నుగా నిలవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

**భూక్య రంజిత్ కుమార్ గాదెపాడు సర్పంచ్ మరియు**

**సింగరేణి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు.**

సెల్ **6300081779**

## అనారోగ్యంతో రిటైర్డ్ ఇంజనీర్ ధర్మారావు మృతి

**శోకసముద్రంలో కుటుంబ సభ్యులు**



**బోనకల్, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన ప్రముఖ రిటైర్డ్ ఇంజనీర్ కోటా ధర్మారావు(70) ఆనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి కన్నుమూశారు. ఆయన మృతితో స్వగ్రామం నారాయణపురంతో పాటు ఆయన కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదం అలుముకుంది. మారుమూల గ్రామీణ ప్రాంతంలో సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ధర్మారావు.. బాల్యం నుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ ఎంతో కష్టపడి చదువుకున్నారు. తన ప్రతిభతో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించి, ఇంజనీర్‌గా అనేక సంవత్సరాల పాటు అత్యుత్తమ సేవలందించారు. ఉద్యోగ బాధ్యతలలో నిబద్ధతను చాటుకుంటూనే, తన కుటుంబానికి ఆదర్శప్రాయంగా నిలిచారు. ప్రస్తుతం ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. హైదరాబాద్‌లోని ఏఎస్‌రావు నగర్‌లో స్థిరపడిన ఆయన, సొంత గృహాన్ని కలిగి ఉన్నారు. ధర్మారావు ఆకస్మిక మృతి వార్త తెలిసిన వెంటనే స్థానికులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎంతో మందికి మార్గదర్శిగా నిలిచిన ఆయన మనల్ని వదిలి వెళ్లడాన్ని స్థానికులు జీర్ణించుకోలేకపోతున్నారు. మంగళవారం ఆయన పార్థివదేహాన్ని స్వగ్రామం నారాయణపురానికి తరలించి, అక్కడే కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల సమక్షంలో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబానికి పలువురు ప్రముఖులు, స్థానికులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ధర్మారా మృతితో నారాయణపురం గ్రామంలో విషాద కాయలు అనుముకున్నాయి.

## పల్లె దవాఖానా హెల్త్ చెకప్ కార్యక్రమంలో పాల్గొన్న ముచ్చర్ల సర్పంచ్ జాటో త్ లూసీ



**కామేపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 13** కామేపల్లి మండలంలోని ముచ్చర్ల గ్రామం లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జైయె లూసి పల్లెదవ ఖానా సందర్శించి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది మరియు డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు సూచించడం జరిగింది పైపులైను పనులను పరిశీలించి వారికి సలహాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ ఈ అనురాధ పల్లె దవాఖాన సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం**

**రూ.30 లక్షల విలువ చేసే సంక్షేమ చెక్కుల పంపిణీ చేసిన చైర్పర్సన్**




మధిర ప్రజా జ్యోతి పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యమని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు.మంగళవారం మధిర తహశిల్దార్ కార్యాలయంలో తహశిల్దార్ రాళ్లబండి రాంబాబుతో కలిసి ఆమె కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం 30 మంది లబ్ధిదారులకు, ఒక్కొక్కరికి రూ.1,00,116/- (ఒక లక్షా నూట పదహార్లు) చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ, ఆడబిడ్డల పెళ్లిళ్లకు తల్లిదండ్రులు అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క ఆడబిడ్డ పెళ్లి ఆగిపోకూడదనేదే ఈ పథకాల ముఖ్య ఉద్దేశమన్నారు.మధిర శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో నియోజకవర్గంలో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.లబ్ధిదారులందరూ ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, తలుపుల వెంకటేశ్వర్లు కౌన్సిలర్లు రమణ నాయక్, బెజ్జం రాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, కౌన్సిలర్ రమణ నాయక్,కౌన్సిలర్ బెజ్జం రాజు, కాంగ్రెస్ నాయకులు దోర్నాల వెంకట రవి,ఎర్రగుంట రమేష్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో కాంగ్రెస్ నేతలపై లాఠీఛార్జిను ఖండించిన పన్యాల జైపాల్ రెడ్డి

**ఎల్బీనగర్ :** ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డికి గాయాలు కావడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై లాఠీఛార్జి చేయడం ఆందోళనకరమని అన్నారు.

# డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**మూడు ప్రాంతాల్లో సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన**

**గ్రామపంచాయతీ నిధులతో అవసరమైన చోట్ల మురుగునీటి కాలువల నిర్మాణం**

**సర్పంచ్ బానోతు జ్యోతి కొండ**



**బోనకల్, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి) :** బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ శ్రీకారం చుట్టారు. గ్రామంలో మురుగునీటి సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో గ్రామపంచాయతీ నిధులతో మూడు ప్రాంతాల్లో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. గ్రామపంచాయతీ నిధులను సద్వినియోగం చేస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాభివృద్ధికి గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని వారు అన్నారు. చెన్న లక్ష్మాద్రి ఇంటి వద్ద నుంచి బానోత్ మురళి ఇంటి వరకు,గద్దె నాగేశ్వరరావు ఇంటి వద్ద నుంచి ఇటుకల వెంకటస్వామి ఇంటి వరకు,యార్లగడ్డ చిన్న నరసింహ ఇంటి వద్ద నుంచి దోమల ప్రసాద్ ఇంటి వరకు సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు.

గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలను తగ్గించి, మురుగునీటి పారుదలకు మెరుగైన మార్గం కల్పించేందుకు ఈ పనులు ఉపయోగపడనున్నాయి. అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో ఆయా ప్రాంతాల ప్రజలు గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు కొండ, పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు.. యార్లగడ్డ కుమారి, మరీదు శేషు, అంతోటి శ్రీను, పోటు వెంకటేశ్వర్లు, అంతోటి సునీత, షేక్ మీరా సాహెబ్, జరుపుల లావణ్య, ఉప్పర శ్రీను, షేక్ నౌషిన్, గ్రామ పెద్దలు.. సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, బొమ్మ కంటి రంగారావు, తెల్లాకుల శ్రీనివాసరావు, గుగులోతు నాగేశ్వరరావు, నందమూరి సత్యానారాయణ, తేలూరి రమేష్ , యార్లగడ్డ శ్రీను, గంగుల పుల్లయ్య, మొర్ల శ్రీను, యార్లగడ్డ రమేష్, చిట్టూరి శ్రీనివాస ప్రసాద్, మొర్ల ఆంజనేయులు, బండి వెంకటేశ్వర్లు, ఒరుగు నరసింహారావు, టైగర్ విజయ్, గద్దె రామారావు, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా చిలుకూరి ఉపేందర్ జన్మదిన వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి) అక్టోబర్:13:** ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్రకటించిన నూతన డివిజన్ అధ్యక్షుల జాబితాలో ఖమ్మం నగరంలోని 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన చిలుకూరి ఉపేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గత కొంతకాలంగా డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ బలోపేతానికి ఉపేందర్ విశేష కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుపాకుల శ్రీను పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, కాంగ్రెస్ పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తున్న ఉపేందర్ సేవలు అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా చిలుకూరి ఉపేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. 18వ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు తుపాకుల శ్రీను, బొజ్జల సురేష్, కూరపాటి ఉదయ్ సుమన్ , లక్ష్మణ్, కృష్ణ ,కూరపాటి మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల కన్నా ప్రజా సంతృప్తి కీలకం

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయ తెరపై ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వేస్తున్న ఎత్తులు, పైఎత్తులు ప్రత్యర్థులకు నిద్రలేకుండా చేస్తున్నాయి. రాజకీయ వ్యూహాల్లోనూ, మైండ్ గేమ్‌లోనూ తనదైన దూకుడు ప్రదర్శిస్తున్న రేవంత్.. పాలన విషయానికి వచ్చేసరికి మాత్రం అదే స్థాయిలో సక్సెస్ కాలేకపోతున్నారనే విమర్శలు క్షేత్రస్థాయి నుంచి గట్టిగా వినపడుతున్నాయి. ప్రభుత్వ మార్పుతో సరికొత్త సంచలనాలు వస్తాయని ఆశించిన సామాన్య ప్రజలు.. కనీసం గతంలో అందిన సంక్షేమ పథకాలైనా సక్రమంగా అందుతాయా లేదా అనే సందేహంలో పడిపోయారు.గత బీఆర్ఎస్ హయాంలో అమలులో ఉండి, ప్రజల దైనందిన జీవితంలో భాగమైన కొన్ని పథకాలు రేవంత్ రెడ్డి పాలనలో మందగించడం, అసలు అమలు కాకపోవడం ప్రధాన విమర్శలకు దారితీస్తోంది. కొత్తగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు అమల్లో సాంకేతిక, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న సమయంలో, పాత

# విద్యుత్ వినియోగదారులు పొదుపు మంత్రాన్ని పాటించాలి.





**ఈ పంటకు ఎటువంటి డొకా లేదు.**

**వ్యవసాయానికి విద్యుత్ లోటు మాత్రమే ఉంది.**

**రోజుకు 11 గంటలు విద్యుత్ సరఫరా.**

**ఖమ్మం జిల్లా ఎస్ఈ శ్రీనివాస చారి.**

**పాలేరు ఆర్.సీ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి** ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రాజెక్టులలో నీటి నిలువలు లేకపోవడంతో విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం చూపిందని ,అందుకే ఓవర్ లోడ్ విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్ఈ శ్రీనివాస చారి తెలిపారు. మంగళవారం కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన రైతుల నుండి విద్యుత్తు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది ఉత్పత్తి తగ్గి డిమాండ్ పెరగడం, వ్యవసాయానికి గతం కన్నా 30 శాతం వినియోగం అధికంగా ఉండడం వల్ల రైతులకు వ్యవసాయానికి 11 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ ఓవర్ లోడు సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ఓవర్ లోడ్ సమస్య గురించి తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు అనధికారికంగా వినియోగిస్తున్న మోటార్లు గురించి తెలిసిన ,రైతులు తమ పంటలను కాపాడుకునే విషయంలో వెసులుబాటు కల్పిస్తూ అదనపు మోటార్లను తొలిగించడం లేదని తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మరమ్మత్తులకు గురైతే వెంటనే కొత్త ట్రాన్స్ఫార్మలను ఇచ్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఖరీఫ్ పంటకు ఎంత కష్టమైన విద్యుత్ ను అందించే విషయంలో రాజీపడమని అన్నారు. వరి పంట మరో నెల రోజులలో చేతికొస్తుందనీ ఈనెల రోజులు 11 నుండి 12 గంటలు పాటు వ్యవసాయానికి విద్యుత్ అందిస్తామని అన్నారు. సగటున జిల్లాలో రోజుకు 12 ట్రాన్స్ఫార్మర్లు మరమ్మత్తులకు గురి అవుతున్న ఇప్పటికే 300 పైగా మరమ్మతులు పూర్తి చేసుకున్న ట్రాన్స్ఫార్మర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.. అలాగే విద్యుత్ గృహ వినియోగదారులు పొదుపు మంత్రాన్ని పాటించాలని సూచించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా విషయంలో ఏదైనా అంతరాయం కలిగితే మరల రాత్రి వేళలో రెండు మూడు గంటలు సరఫరా ఇచ్చే వెసులుబాటును కూడా పరిశీలిస్తున్నామని అన్నారు. అలాగే విద్యుత్ శాఖ నుండి ఎల్సీలు ఎక్కువ లేకుండా విద్యుత్ సరఫరాయానికి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు రబీ సీజన్లో వరి పంటకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని కోరారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు ఉంటే 8712483490 , 1800 4250028 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఆయన వెంట డిఈ సిహెచ్ నాగేశ్వరరావు , ఏడిఏ రాజేష్ , ఏడిఈ వెంకట్ ఉన్నారు.

# ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఘనంగా ముద్ద పప్పు బతుకమ్మ సంబరాలు వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంగణంలో తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు అంబరాన్ని తాకాయి. జేఏసీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించిన 'ముద్ద పప్పు బతుకమ్మ' సంబరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి.?ఈ వేడుకల్లో జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస రావు వివిధ జేఏసీ నాయకులు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. కార్పొరేషన్ ప్రాంగణంలో పూలతో ఎంతో అద్భుతంగా, సుందరంగా తీర్చిదిద్దిన బతుకమ్మ వద్ద చైర్మన్ శ్రీనివాస రావుతో పాటు ఇతర నాయకులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.?అనంతరం నాయకులు,ఉద్యోగులు, మహిళా సిబ్బంది అందరూ కలిసి ఉత్సాహంగా బతుకమ్మ చుట్టూ తిరుగుతూ సాంప్రదాయ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ఆచారాలను, సమ్మిళిత సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు



ఎంతగానో దోహదపడతాయని జేఏసీ చైర్మన్ నాయకులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. పచ్చని కండువాలతో హోరెత్తిన ఈ సంబరాల్లో కార్పొరేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# ఎల్‌నినో ప్రభావ పరిస్థితుల్లో మిర్చి, టమాటా పంటల పరిశీలన






---పంటల పరిస్థితులపై క్షేత్రస్థాయిలో పరిశీలన

---రైతులకు తగిన సూచనలు

జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి ఎం. వి. మధుసూదన్

**ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి)అక్టోబర్: 13:** ఎల్‌నినో ప్రభావంతో మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పంటల స్థితిగతులను తెలుసుకునేందుకు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్ మంగళవారం ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల్లోని మిర్చి, టమాటా పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. పాలేరు ఉద్యాన అధికారి వెంట ఉండగా, పంటల ప్రస్తుత పరిస్థితులను, సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంటలపై అధిక ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేలలో తేమను కాపాడుకోవడం, అవసరాన్ని బట్టి సమతుల్యంగా నీటి తడులు అందించడం, నీటి వృథాను నివారించడం, పంటలను చీడపీడలు, తెగుళ్ల బారిన పడకుండా ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపారు. ముఖ్యంగా మిర్చి, టమాటా సాగులో పంట దశను బట్టి నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలని, ఉద్యాన శాఖ అధికారుల సూచనల మేరకు అవసరమైన యాజమాన్య చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను సంరక్షించుకుంటూ మెరుగైన దిగుబడులు సాధించేందుకు రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉద్యాన అధికారి పేర్కొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి.. ముగ్గురు అరెస్ట్.. రూ.17,300 నగదు స్వాధీనం

**మెదక్, అక్టోబర్ 13: పెన్ పవర్:** మెదక్ జిల్లాలో పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసులు నిఘా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా కూల్చారం మండలం పోతన్‌శెట్టిపల్లి గ్రామంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్ వద్ద పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో మెదక్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.17,300 నగదు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిని కూల్చారం గ్రామానికి చెందిన సత్యనారాయణ, శేఖర్, నర్సింలుగా గుర్తించారు. పేకాటకు సంబంధించి కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు.

## సన్న బియ్యం ఎగుమతికి తెలంగాణ ప్రణాళికలు

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పండుతున్న మేలురకం సన్న బియ్యాన్ని అంతర్జాతీయ మార్కెట్లకు పరిచయం చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఆసియా, ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాల్లోనికొనుగోలుదారులతో దీర్ఘకాలిక సరఫరా ఒప్పందాలు కుదుర్చుకోవడంపై దృష్టి సారించింది. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరిగిన 'అంతర్జాతీయ ప్రపంచ వరి సదస్సు (ఐడబ్ల్యుఆర్‌సీ) 2026'లో ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం తన లక్ష్యాలను స్పష్టం చేసింది. ఈ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, తెలంగాణ బియ్యాన్ని నేరుగా కొనుగోలు చేసేందుకుముందుకు రావాలని అంతర్జాతీయ రిటైలర్లు, ఫుడ్ కంపెనీలు, ఎగుమతిదారులను ఆహ్వానించారు. కేవలం దేశీయంగా మిగులు నిల్వలను నిర్వహించడమే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్లలో అధికవిలువను సృష్టించడంపై దృష్టి సారించామని ఆయన వివరించారు. దేశీయ ఆహార భద్రతకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు. గత సీజన్‌లో తెలంగాణలో 18.5మిలియన్ టన్నుల వరి ఉత్పత్తి జరిగిందని, ఇది దేశ మొత్తం ఉత్పత్తిలో దాదాపు 12 శాతమని స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. విదేశీ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అధిక నాణ్యత కలిగినసన్న, మేలురకం బియ్యాన్ని బ్రాండెడ్, ట్రేసబుల్ (ఎక్కడ పండిందో గుర్తించే వీలున్న) పద్ధతిలో సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. గత ఏడాది ఫిలిప్పీన్స్‌కు 30,000 టన్నులబియ్యాన్ని విజయవంతంగా ఎగుమతి చేసిన అనుభవంతో ఈ కొత్త ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు. ఒకవైపు ప్రభుత్వం ఎగుమతులపై దృష్టి సారిస్తుండగా, మరోవైపు రాష్ట్రంలోసన్న బియ్యం ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. 'సన్న బియ్యం' పీడీఎస్ పథకం కింద ప్రభుత్వం పెద్ద ఎత్తున ధాన్యం సేకరించడం, కొన్ని జిల్లాల్లో వరి సాగు తగ్గడం, ఎల్ నినో ప్రభావంపై ఆందోళనల కారణంగా బహిరంగ మార్కెట్‌లో బియ్యం లభ్యత తగ్గింది. దీంతో కొద్ది వారాల క్రితం కిలో రూ.70 ఉన్న సన్న బియ్యం ధర ఇప్పుడు రూ.80–82కి చేరింది.

## కోటమైసమ్మ జాతర ప్రాంతాన్నిపరిశీలించిన పోలీసులు .

ఈనెల 20 నుంచి జాతర. ట్రాఫిక్, పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి – సీఐ ఎన్.సాగర్, ఎస్సైబి.గోపి.



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అతి పెద్ద జాతర సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయ పల్లి గ్రామంలోని కోటమైసమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో దసరా పండుగ రోజు నుంచి వారం రోజులపాటు అత్యంత భక్తులతో నిర్వహించు జాతర ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులు మంగళవారం పర్యవేక్షిస్తున్నారు. కోటమైసమ్మ జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉండటంతో ముందస్తు ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. సింగరేణి సీఐ నూనావత్ సాగర్, ఎస్సై బైరు గోపి లు జాతర జరిగే శ్రీ కోటమైసమ్మ తల్లి ఆలయ పరిసరాలను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ కు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా వాహనాల పార్కింగ్ కోసం అనువైన ప్రదేశాలను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగానే ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వారు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కే.వెంకటయ్య లు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో జాతర విజయవంతానికి కృషి చేస్తున్నట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పగడాల మోహన్ కృష్ణ, పర్సా లలిత్ సాయి, ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాష్ శర్మ, భైరవభట్ల సాయిరాం శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో అక్రమంగా తరలిస్తున్న 11 ఆవులు పట్టివేత

**మంథని, అక్టోబర్ 13 పెన్ పవర్:** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని కూచిరాజపల్లి వద్ద అక్రమంగా తరలిస్తున్న 11 ఆవులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. రెండు చిన్న ట్రాలీలలో ఆవులను కరీంనగర్‌కు తరలిస్తుండగా పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

వివరాల ప్రకారం.. ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ సోమన్న, ఎండీ తుఫాన్ కలిసి 11 ఆవులను రెండు చిన్న ట్రాలీలలో కరీంనగర్‌కు తరలిస్తున్నారు. ఈ క్రమంలో మంథని పట్టణంలోని కూచిరాజపల్లి వద్ద టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారిని పట్టుకున్నారు. పట్టుకున్న ఆవులను, అలాగే నిందితులను తదుపరి విచారణ నిమిత్తం మంథని పోలీసులకు అప్పగించారు.